యండపల్లి భాస్కరరావు

# ఆటబొమ్మ

**రేవతి ఆశ్చర్యంగా చూసింది. ఎప్పుడూ తనను అల్లరి చేస్తూ వుండే వాడేనా ఇతను అనుకుంది. మొదటిసారి ఇద్దరూ సినిమాకు వచ్చినప్పుడు సిగ్గుగా ఒదిగి ఒదిగి కూర్చొన్న తనను ఎన్ని ఆటలు పట్టించాడు. ఇవాళ....**

శ్రీదేవి గడియారంకేసి చూసింది.

"రాత్రి పదిగంటలవుతున్నా ఈయనగారు ఏం చేస్తున్నారో! ఇంట్లో ఒక్కత్తె ఎలా వుంటుంది అనే యింగితం లేకుండా అందులోనూ శోభనం జరిగి నెలరోజులైనా కాకుండా ఈ పార్టీలు తిరుగుడు ఏమిటి?" నూట ఇరవై తొమ్మిదోసారి అనుకుంది శ్రీదేవి.

గోడమీది అద్దంలో తన మేకప్పు తననే హేళన చేస్తున్నట్టుగా అనిపించింది. శ్రీదేవి పరువపు బరువులకంటే మేకపు మెరుగులే ఎక్కువ ఆకర్షిస్తాయి. మగవాడి మతి పోగొడుతుంటాయి.

అందుకే రాజు అంటూవుంటాడు "దేవీ నీ పైపై మెరుగుల అందం మగపురుగుల్ని నిప్పులో పడేలా చేస్తుంది" అని.

బరువుగా నిట్టూర్చింది శ్రీదేవి. స్కూటరు చప్పుడైంది.

చటుక్కున సోఫాలోంచి లేచి వాకిట్లోకి వచ్చింది.

స్కూటరు వరండాలో పెట్టి తాళం వేసి మెట్లెక్కి వచ్చాడో యువకుడు.

"నా పేరు రాము అండీ. రాజు పార్టీనుండి వచ్చాడాండీ?"

అర్థంకాక చూసింది శ్రీదేవి. స్కూటరు రాజుదే! ఇతను ఎవరు? ఇతనికెందుకిచ్చాడు. రాజుకేమైనా యాక్సిడెంట్..."

"రాజు నేనూ ఒకే ఆఫీసులో పనిచేస్తున్నామండీ! సాయంత్రం నేను వాడిదగ్గర స్కూటరు అడిగి తీసుకొన్నాను. అది యిచ్చేసి వెడదామని వచ్చాను." అన్నాడు రాము.

"వారెలా వస్తానన్నారు?"

"వాడి ఫ్రెండు కార్లో వస్తానన్నారండీ. తాళం చెవులు"

వచ్చిన దగ్గరనుండి రెప్పవేయకుండా పల్చని శ్రీదేవి చీరెలోని అందాల్ని తరచి తరచి చూస్తూ తాళం చెవులు అందించాడు రాము.

"థాంక్స్" అంటూ చేయి జాపింది శ్రీదేవి పైట సర్దుకుంటూ.

"వస్తానండీ"

"మంచిదండీ"

మెట్లు దిగబోతూ ఆగిపోయి ఏదో మరచినట్లు వెనుతిరిగాడు రాము. శ్రీదేవి అలాగే చూస్తోంది. చటుక్కున ఆమెను లోనకి త్రోసుకుంటూ వెళ్ళి తలుపేశాడు.

ఎడమచేత్తో ఆమె నోరు మూసాడు కుడిచేత్తో ఆమెని కదలకుండా పట్టుకున్నాడు. శ్రీదేవి భయంతో వణికిపోతూ అతన్నే చూడసాగింది. తలతో గోడమీదవున్న లైటు స్విచ్చును ఆఫ్ చేశాడు.

గదంతా చీకటి.

అతను వూహించని వేగంతో ఎత్తుకుని వెళ్ళి మంచంమీద పడవేశాడు. ఆమె కేక వేయబోయేలోగానే మీదపడి నోరుమూసాడు.

అతని ముఖంలో రంగులు మారిపోతున్నాయి. ఆమె లేడి పిల్లలా వణికిపోతోంది.. ఏ క్షణంలోనైనా రాజు వస్తాడేమోననే ఆశ...

"రాజు తెల్లారేదాకారాడు. మొండికెయ్యక చెప్పినట్టు విను" కర్కశంగా అన్నాడు రాము.

ఆమె ఆశ కాస్తా చచ్చిపోయింది. రాజు ఆశ లేదు. తనెలాగైనా వీడినుంచి తప్పించుకోవాలనే తపన ఎక్కువైంది మంచంమీద నుండి విరుచుకొని లేవబోయింది. అతను తన తలతో ఢీ కొట్టాడు. తల పగిలిందా అనిపించింది శ్రీదేవికి.

అతను ఆమెకు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు.

ఆమె చీరెను నోట్లో కుక్కాడు. రెండు చేతులను తన చేతులతో జోడించి పట్టుకొని ఆమె మోకాళ్ళమీద కూర్చొన్నాడు.

ఆమె కదలడానికి అవకాశం నడుము దగ్గర మాత్రమే!

తప్పించుకోడానికి ఆమె చేసే ప్రయత్నంలో వింతగా కదులుతున్న ఆమె నడుమును, జాకెట్టును ఆశగాచూస్తూ ఆవేశంగా వున్నాడు రాము.

శ్రీదేవికి ఏడుపు వచ్చింది. తన నిస్సహాయ స్థితికి, ఆడబ్రతుకు మీదే రోత పుట్టింది. ఇంట్లో ఇంకొక పెద్ద దిక్కు వుంటే ఎంత బాగుండేది' ఏకాంతం వుండాలని తను పట్టుబట్టి అత్తమామల్నించి విడిగా వున్నందుకు మంచి శాస్తే జరిగింది.

శ్రీదేవి కదలకుండా ఇలా ఆలోచనల్లో పడగానే రాములోని రాక్షసుడు విజృంభించాడు. ఆమెను ఆక్రమించేశాడు.

అనాదిగా వస్తున్న మగవాడి అహంకారానికి ప్రతీకగా ఆడదాని అందం ఆకర్షణ, పూలమాలికలుగా వేసుకొని మత్తుగా ప్రక్కన వాలాడు రాము...

భుజంమీద చెయ్యిపడగా, మల్లెలు గుప్పుమనగా వ్రాస్తున్న కథను ఆపి వెనక్కు తిరిగాడు వాసు.

"కథలో బ్రహ్మాండంగా రేప్ చేస్తున్నారే" అంది రేవతి.

"నిన్ను కట్టుకున్నాక కథల్లో కాకపోతే నిజంగా చేస్తే వూరుకుంటావా?"

"వూరుకోకపోబట్టి మీరు చెయ్యట్లేదన్న మాట! లేకపోతే చెయ్యాలనే!"

"ఏం మగవాడిని కాదా?"

"ఆ అహంకారమే వద్దు. మగవాడైనంత మాత్రాన ఆడదాన్ని మీరు కథల్లో వ్రాసినట్లుగా రేప్ చేసెయ్యవచ్చు అనుకోవడం పొరబాటు!"

"అయితే నీ వనేదేమిటి? కథమాట వదిలెయ్. నిజ జీవితంలో జరుగుతున్న వాటి మాటే

ఏటి?"

"మీరు చూశారా? పత్రికల్లో వ్రాసేది మీలాంటి వారేగా?"

"పోలీసు కేసులు, కోర్టు తీర్పులు. ఇవ్వన్నీ కూడా కొట్టివేసేవేనా?"

"కవిగారూ, నేననేది కేసులు తీర్పుల విషయం కాదు. రేపుల విషయం! మీ కథల్లో వ్రాసినట్లుగా రేపులు జరగవు అని! మీరు కలల్లోంచి వాస్తవం లోనికి రండి"

"సరే రేవతీ నేను వాస్తవంలోకి వస్తాను. నేను వ్రాస్తున్న కథలో రాములాగా నేను నిన్ను అంటే శ్రీదేవిని రేప్ చేసినట్లుగా చెయ్యాలే నంటావా?"

"మంచి ఎత్తే వేశారే? ఇవ్వాల్టికి వద్దులెండి!"

"నేను సీరియస్‌గా మాట్లాడుతున్నాను రేవతీ! ఒప్పుకుంటావా లేదా?"

"రేప్ చెయ్యదలచుకున్న వాళ్లు పర్మిషను అడిగి రేప్ చేస్తారా?" కవ్వింపుగా నవ్వింది రేవతి.

ఛాలెంజి ఒప్పుకుందని వాసు అర్ధంచేసు కొన్నాడు

చటుక్కున ఆమె పైటచెరగు పట్టుకో బోయాడు. ఆమె నేర్పుగా తప్పుకుంది. అతణ్ణి మంచం చుట్టూ త్రిప్పించి అందకుండా. అతడికి ఆవేశం ఆయాసం రెండూ వస్తున్నాయి. ఆమె కాళ్లు తట్టుకొని మంచంమీద పడిపోయింది. వాసు విజయగర్వంతో ఆమెమీద పడ్డాడు. కథలోలాగా ఆమె రెండు చేతులు పట్టుకోవడానికి ఎంత ప్రయత్నించినా దొరకడంలేదు రేవతి అతడి అవస్థను చూసి నవ్వుకుంది. చేతులు పట్టుకోనిచ్చింది.

ఇక మోకాళ్లు అందుకోవాలి వాటిని అందనివ్వకుండా కొంతసేపు అతణ్ణి ఆట పట్టించి లొంగిపోయింది.

అతడికి గెలిచాననే గర్వం తప్ప ఉద్రేకం కలగటంలేదు. తన పరిస్థితికి తనకే ఆశ్చర్యం వేసింది వాసుకి.

"మీరే గెలిచారండీ" అంటూ అతణ్ణి పెన వేసుకుపోతూ ఉద్రేక పరిచింది రేవతి

అతడామెను అనుభవించినా అసంతృప్తితో ప్రక్కకు వాలాడు.

ఆలోచనల్లో ఎప్పుడు నిద్రబోయాడో తెలియదు.

మరునాడు పుదయం ఆఫీసుకెళ్ళే ముందు రేవతి అంది.

"సాయంత్రం త్వరగా వచ్చేస్తారా?"

"ఏమిటీ విశేషం?"

"విశేషం గురించి నేను చెప్పాలన్నమాట! వారం రోజులు ముందుగా గుర్తుచేసినా లాభం



లేదా? ఇవాళ ఎన్నో తేదీ?"

"ఓహ్! ఇవాళ మన మారేజ్ డే కదూ! త్వరగా వచ్చేస్తాను. ప్రోగ్రామ్ ఏమిటి? ఇవాళ కూడా రేప్..."

"నథింగ్! సాయంత్రం మీరురాగానే బిర్లా మందిర్ వెళ్ళి అట్నుంచి అశోకాలో భోంచేసి అమరావతిలో సెకండ్‌షో సినిమా తరువాత...

"ఇంటికి వచ్చి పట్టడాం..." సినిమా స్టయిల్‌లో వాసు అన్నాడు.

"ఓ. కే." అంది రేవతి.

స్కూటర్ తీసుకొని ఆఫీసుకు వెళ్ళిపోయాడు వాసు.

సాయంత్రం అయిదింటికల్లా స్నానంచేసి తయారుగా కూర్చుంది.

వాసుకు ఇష్టమైన గులాబిరంగు చీరె, బ్లౌజు వేసుకుంది.

పంటికి అంటుకుపోయిన బ్లౌజులోంచి బ్రాస్పష్టంగా కనిపిస్తూ చూసే వారిని ఆకట్టుకునేలా వుంది. బిగుతుగా కట్టుకున్న చీరె వంట్లోని వంపుల్ని మరింత సొగసుతో కంటిని మరింత ఆకట్టుకునేలా చేస్తోంది. మెళ్ళోని సన్నని గొలుసు వింత శోభనిస్తోంది. స్వతహాగా అందగత్తె. మెరుగులతో మెరుపుగత్తె అయింది.

వాకిట్లో వున్న రేవతిని చూడగానే వాసుకు మతిపోయింది.

"రేవతీ..." తమకంతో అన్నాడు, "సినిమా మానేద్దాం!"

"అలాగే. మీరు ముందు స్నానంచేసి రండి. నేనీలోగా కాఫీ రెడీ చేస్తాను"

"దేవిగారి ఆజ్ఞ" అని కొంగొట్లోవున్న రేవతిని వదలి బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు.

బాత్‌రూమ్‌లో నీళ్ళచప్పుడు అవుతుండగా రేవతి వంటింట్లోకి వెళ్ళింది. కాఫీ రెడీ అయినా వాసు ఇంకా బయటకురాలేదు.

"ఇంత సేపు స్నానం ఏమిటో" అని అనుకుంటూ "బాత్‌రూమ్‌లో చప్పుళ్ళు కూడాలేదు. ఏమయ్యారు" అని తలుపు తోసింది.

వాసు చటుక్కున ఆమెను లోనకులాగి తలుపేసి షవర్ ఆన్‌చేశాడు, ఆమెను మాట్లాడనివ్వకుండా పెనవేసుకుపోయాడు.

ఏడున్నరకు కాఫీ అందిస్తున్న రేవతి కేసి చూస్తూండిపోయాడు

అయిదింటికి విరిసిన గులాబీ సుందరి కాదిప్పుడు రేవతి. తెల్లని సన్నజాజుల పరిమళంతో బొండు మల్లెలా వుంది.

తెల్లని వాయిల్ చీరె, జాకెట్టు, తెల్లని గాజులు..."ఏ చీరనైనా అందంగా కట్టుకోగల నేర్పు ఆమె స్వంతం" అనుకున్నాడు వాసు.

"ఆలోచనలు తరువాత తీరిగ్గా ఆలోచించవచ్చు! ముందు కాఫీ తీసుకోండి"

కాఫీ హెచ్చరికతో ఈ లోకంలోకి వచ్చి మెల్లిగా త్రాగాడు.

"సినిమా తప్పనిసరి అంటావా?" అంటూ రేవతిని అందుకోబోయాడు.

అతణ్ణి తప్పించుకొంటూ "కంపల్‌సరీ!" అంది.

"అయితే ఒక్క ఓకే అడ్‌హాక్‌గా ఇవ్వాలి"

"నో.నో! మీరు ఒక్క ఓకేతో ఆగరు. మళ్ళీ మేకప్ అయ్యేందుకు నాకు ఓపికలేదు."

"అయితే మరీ మంచిది. నో పిక్చర్..." అంటూ మీదకు రాబోయాడు.

"నా కనీసపు కోర్కె తీర్చరన్నమాట!" సీరియస్‌గా అంది.

"అరే అంతలోనే సీరియస్ అయితే ఎలా సుందరీ?" అని గబగబ డ్రస్సింగ్ చేసుకొని బయలుదేరాడు.

స్కూటర్ టాంక్‌బండ్ మీదకు వచ్చింది. తన స్కూటర్ నేరుగా పోనిస్తూ సైడ్ మిర్రర్ చూశాడు. ఓ యువకుడు హిప్పీ వేషంలో వున్నాడు మోటార్ సైకిల్ మీద ఫాలో అవుతున్నాడు. వాడి దృష్టి రోడ్డు మీద లేదు. రేవతి మీద వుంది. తన తల త్రిప్పి వాడికేసి చూశాడు కోపంగా!

హిప్పీవాడు స్పీడుగా ఓవర్ టేక్ చేసి వెళ్ళిపోయాడు.

హుస్సేన్‌సాగర్ చల్లగాలికి ముంగురులు ఎగురుతుండగా విలాసంగా సవరించుకొంటూ, అతని వీపుకు బల్లిలా అంటుకుపోయింది రేవతి.

మళ్ళీ ఏదో స్కూటర్ తనను ఫాలో అవుతోందని గ్రహించాడు వాసు. తల త్రిప్పి చూశాడు. లాభం లేకపోయింది. స్లో చేశాడు. వాడూ స్లో అయ్యాడు. రోడ్డు ప్రక్కన టక్కున ఆపేశాడు వాసు.

వెనకాలే వస్తున్న స్కూటర్ మీద వున్న ఇద్దరు యువకులు-కాలేజీ కుర్రాళ్ళలా వున్నారు. దాటేసి వెళ్ళిపోయారు. పోతూపోతూ "బండి మోషన్‌లెస్ అయిందేం బాబాయ్" అని ఒకడంటే రెండోవాడు "ప్రెషర్ ఎక్కువైందిరా అబ్బాయ్" అని రెండో వాడన్నాడు.

"ఈడియట్స్" కోపంగా అనుకున్నాడు వాసు.

"ఏమైందండీ! స్కూటరెందుకు ఆపేశారు?"

"అహా! ఏం లేదు. కొంచెంసేపు ఇక్కడే కూర్చొని వెళదామని" అన్నాడు తన ఆలోచనలను పసికట్టకుండా.

స్కూటర్‌ను పార్క్ చేస్తూ దూరంగా నిలబడ్డ రేవతికేసి చూశాడు. గాలికెగురుతున్న ముంగురులు, బిగుతుగా వున్న చీరెలోంచి కనిపిస్తున్న పిరుదులవంపులు జాకెట్లోంచి బిగించి వేసుకున్న బ్రాకనబడుతూ నడుం క్రిందకు కట్టుకున్న చీరెకూ జాకెట్టుకూ మధ్య నున్న తెల్లని శరీరం ఎవరినైనా ఆకర్షించేలా వుంది. "దీన్ని ఆకర్షణ అనరు. వుద్రేకపరచడం అంటారు" అని వాసులోని రచయిత అన్నాడు.

"ఏమైనా ఈ అందం నా స్వంతం. ఇంకొకరు ఎందుకు చూడాలి?" వాసులోని అహం పలికింది.

రేవతి నడుం మీద చెయి వేసి రోడ్డు దాటించి చెరువు వైపు రైలింగ్ ప్రక్కన వున్న బల్లమీద కూర్చున్నారు.

"గుడి మూసేస్తారేమోనండీ. ఇక్కడెందుకు కూర్చోవడం?"

"ఇక్కడ బాగాలేదా?"

"ఇక్కడికంటే అక్కడ ఇంకా బావుంటుంది!"

"మరీ బావుంటే ఇబ్బంది! భరించలేం!"

"రచయిత మాటలు వద్దండీ! బావుంటే భరించలేకపోవడం ఏమిటీ?"

"పోనీలే రేవతి! ఆ విషయం వదిలెయ్! ఏ సినిమాకు వెళదాం?"

"అమరావతిలో చూద్దాం అనుకున్నాంగా!"

"బావులేదట!"

"అయితే డ్రీంలాండ్‌లో మళయాళం చూద్దాం!"

"వాట్! ఆ సెక్స్ సినిమా నీవు చూస్తావా?" నమ్మలేనట్టుగా చూశాడు.

"ఏం? మీరు చూడగాలేంది నేను చూడకూడదా?"

"అదికాదు రేవతి. ఆ సినిమాల్లో ఆడదాన్ని మరీ చీప్‌గా, వల్గర్‌గా చిత్రీకరిస్తారు. ఆడ్రస్సింగ్,



బాబోయ్

నౌఖరు రామన్న హడావుడిగా పరిగెత్తుకొచ్చాడు.

"అమ్మగోరూ! అయిగోరు గుమ్మంకాడ పడిపోయారండి; ఓ చేతిలో పేపరు. ఇరో చేతిలో పెద్ద పేకెట్ వున్నది" అన్నాడు

"అయ్యో బాబోయే! అది నా చీర..." అంటూ పరిగెత్తింది తాయారు

-సుశ్రీ (నిడుబ్రోలు)

తెలివి... శంకర్





**ఆపడు**

"అయ్యో బస్ క్రింద కోడిపిల్ల పడింది. డ్రయివర్ బస్ ఆపకుండా పోతున్నాడు." గగ్గోలుగా అన్నాడు సింహాచలం.

"ఇంత చిన్నదానికి బస్ ఆపుతాడా. మనుషులు పడితేనే ఆపడంలేదు" అన్నాడు భద్రాచలం.

-జి. శంకర్ బాబు (హైద్రాబాద్)

సిట్యుయేషన్స్...

"ఇంట్లో మీరు చూస్తున్న చేస్తున్న పనుల్ని మరి వల్గర్ అనుకోమన్నారా?"

ఇబ్బందిగా చూశాడు వాసు.

"ఆడవాళ్ళు చూడ కూడదు అని సెన్సార్ వాళ్ళేమైనా సర్టిఫికేట్ ఇస్తారా? మరి మీరు మమ్మల్ని ఎందుకు చూడవద్దంటారు?" చెడి పోతారని అంటాడు మరి మీరు చెడిపోరా?"

"రేవతీ...నీకెలా చెప్పాలో తెలియట్లేదు!"

చిన్నగా నవ్వింది రేవతి.

"చెప్పక్కర్లేదు లెండి. నేను గ్రహించగలను. ఆడదానిలో అలాంటి వూహలు వస్తే మగవాళ్ళు భరించలేరు. అందులోనూ స్వంత భార్య అయితే అమ్మో!" వాసు భుజం మీదకు తల వాల్చుతూ అంది

"నేను కేవలం వాదన కోసమే అన్నానండీ మరేమీలేదు. మీయిష్టం వచ్చిన సినిమాకు వెళదాం! సరేనా? ముందు భోజనం చేద్దాం పదండీ!" అంది అతన్ని లేవదీస్తూ.

"ఇంగ్లీషు పిక్చర్ చూద్దాం. త్వర గా అయిపోతుంది" అన్నాడు వాసు

"ఏం అంత తొందరా?"

"నిన్ను చూస్తుంటే సినిమానే వద్దనిపిస్తోంది. వెంటనే ఇంటికి వెళ్ళి..."

"ఆగండి. ఆగండి! ఇంగ్లీషు పిక్చరే చూద్దాం. ఓ. కే."!

అశోకాలో భోంచేస్తుంటే ప్రక్క టేబుల్ వాళ్ళు కళ్ళార్పకుండా రేవతిని చూస్తుంటే వాసుకి పాములు తేళ్ళు ప్రాకినట్టుగా అనిపించింది. తను మాత్రమే చూసి ఆనందించవలసిన షంపుల్ని అందరూ చూడడం అతనిలో వుక్రోషం పెంచ సాగింది. కాని ఇది నాగరీక సభ్య సమాజం! ఎవరినైనా ఏం అనగలడు?"

"ఏమిటండీ? ఎందుకంత నిరుత్సాహంగా వున్నారు? ఏమైంది మీకు!"

"ఏం లేదు రేవతీ... ఏం లేదు" అన్నాడు తొట్రుపాటుతో.

"మీకిష్టం లేనట్టుంది. సినిమా మానేద్దాం లెండి. ఇంటికే వెళదాం!"

"నో. నో! అలాంటి దేమీలేదు అమరావతి లోనే చూద్దాం పద"

అమరావతిలో కూర్చున్నాక ఆ చల్లగాలికి కొంత తేరుకున్నాడు వాసు. ఏ ఆలోచనలూ లేకుండా స్థిమితంగా చూశాడు. ఇంటర్వెల్‌లో లైట్లు వెల్గగా వెనుక వరుసలో వున్న ఇద్దర్నీ గుర్తించాడు వాసు.

టాంక్ బండ్ మీద ఓవర్ టేక్ చేస్తూ కామెంట్స్ విసిరిన అబ్బాయిలు.

"వెధవలు ఇక్కడ కూడా దాపరించారు" మనసులో తిట్టుకున్నాడు. బయటకు వెళ్ళబోయి కూడా మానుకొని కూర్చుండిపోయాడు.

"ఏమిటీ వెళ్ళబోయి ఆగారేం?"

"ఏం లేదు. ఇంకాసేపట్లో ఇంటి కెళతాం గదా? టీ యిప్పుడెందుకులే అని ఆగిపోయాను"

"ఇక్కడేమీ వుండదా బాబాయ్". వెనక వాడి కమెంట్.

"అంతా ఇంట్లోనేరా అబ్బాయ్." వాడి తోక కామెంట్.

ఏమీ చెయ్యలేక. అనలేక వూరుకున్నాడు వాసు.

అలాంటి వాళ్ళను కదిలిస్తే కంపలా పట్టుకుంటారు ఈ గొడవ నెపంతో అంతా రేవతి మీద సానుభూతి చూపుతారు. అది రేవతి మీద కాదు. ఆమె వయసు పొంగుల అందాల మీద ఆశతో. ఆమె దృష్టిని ఆకర్షించాలనే నెపంతో మాత్రమే.

కాని వాసు అలాంటి ఆలోచనే భరించలేడు.

సినిమా మొదలయింది. అడ్వర్టయిజ్‌మెంట్స్ మొదలయ్యాయి. వాసు అన్యమనస్కంగా వుండడం గమనించి రేవతి వాసు భుజం మీదకు వాలింది. చెయ్యి అతని తొడ మీద వేసింది.

"బాబాయ్ సినిమా మొదలవుతోంది" వెనక వాడన్నాడు.

"గొడవెందుకురా అబ్బాయ్ ఎలాగూ చూస్తాంగా!" వాడి తోక.

వాసు రేవతి చెయ్యిని మెల్లిగా తీసేసాడు.

రేవతి ఆశ్చర్యంగా చూసింది. ఎప్పుడూ తనను అల్లరి చేస్తూ వుండే వాడేనా ఇతను అనుకుంది. మొదటిసారి ఇద్దరూ సినిమాకు వచ్చినప్పుడు సిగ్గుగా ఒదిగి ఒదిగి కూర్చొన్న తనను ఎన్ని ఆటలు పట్టించాడు. ఇవాళ తనుగా చేయి వేస్తే...

రేవతికక్కూడా కోపం వచ్చింది. తన సీట్లో సర్దుక్కూర్చొంది

సినిమా అయిదు నిముషాల్లో అయిపోతుందన గానే రేవతిని లేపుకుని వచ్చి గేట్లో ఆగి సినిమా అవగానే బయటకు వచ్చేశాడు.

అయిదు నిముషాల్లో టాంక్ బండ్ మీదకు వచ్చేశాడు.

"ఏమిటీ స్పీడు! నిదానంగా వెళ్ళండీ"

"నాకు తెలుసులే! నా స్పీడు నీవింకా చూడ లేదు"

"చూస్తున్నానులెండి, ఇవాళ్టి మీ స్పీడు."

"అప్పుడే ఏం చూశావు? ఇంటి కెళ్ళాక"

"ముందు ఇల్లు చేర్చండి తరువాత చూపిద్దురు గాని"

"సర్లే! అయితే ముందు ఇల్లు చేర్చుతాను"

రాత్రి ఒంటి గంట కావస్తోంది. స్కూటర్ టాడ్‌బండ్ మలుపు తిరిగి బోయిన్‌పల్లి వైపుకు



వెళ్లతోంది. స్పీడ్‌బ్రేకర్ దగ్గర స్లోచేసి దాటించు తుండగా రోడ్డుకు అడ్డంగా ఓ మనిషి వచ్చి అర చేత్తో వాసు ముఖం మీద కొట్టాడు. ముక్కు అదిరి నెత్తురు వచ్చింది వాసుకు. స్కూటరు ప్రక్కకు ఒరిగిపోయింది. రేవతి రెండో వైపుకి గెంతింది. వాసు మెడ మీద రెండో దెబ్బ కొడు తూనే రేవతి చీర పట్టుకొని లాగేశాడు

మెడమీద పడ్డ దెబ్బకు ముందుకు తూలి రోడ్డు మీద పడ్డాడు వాసు పడడంలో రాతికి తల కొట్టుకుంది. కళ్ళు తిరిగి స్పృహ తప్పాడు వాసు.

చీరె మొత్తం రౌడీ చేతుల్లో చిక్కుకుపోయి పరికిణా జాకెట్టుమీద మిగిలి భయంగా నిలబడ్డ రేవతిని సమీపించాడు.

ఆ మసక చీకట్లో ఆ రౌడీ ఎవరో గుర్తించింది రేవతి.

రౌడీ కాదు ఎదురింట్లో అద్దెకుంటున్న కాలేజీ కుర్రాడు రాజేష్! తను గమనిస్తూనే వుంది రాజేష్‌ను. దొంగ చూపులు చూడడంతో మొదలు పెట్టి రెప్ప వాల్చకుండా తినేసేట్టుగా చూడ్డంలోకి వచ్చాడు. అందం అతనికి పిచ్చెక్కిస్తున్నందుకు గర్వపడ్డది కాని అతడింతకు తెగిస్తాడనుకోలేదు.

"రాజేష్" భయంగా అంది.

ఉలిక్కిపడ్డాడా వ్యక్తి. సరే! గుర్తించావన్న మాట. నాకు నువ్వు కావాలి అంటూనే ఆమెను ఎత్తుకొని పక్కనున్న స్మశానపు పొదల్లోకి పరుగెత్తాడు.

"రాజేష్! ఒక్క నిముషం ఆగు. నే చెప్పేది విను!"

"నథింగ్! నీకు నీ అందం ప్రదర్శించుకోవాలని, అందరిచేతా పొగిడించుకోవాలని ఆరాటం. అలా పొగుడుతుంటే ఆనందించడం! నీ అలవాటు'

"నా అలవాటుతో నీకేమిటి సంబంధం?"

"ఈ పరిస్థితికి కారణం నీవే!"

"నేనా?"

"ఔను. ముమ్మాటికి నీవే! నీవు ఏ అడవిలోనో హనీమూన్‌లోనోలేవు. నీవు నీ భర్త చుట్టు ప్రక్కల మనుషులున్నారనే విషయాన్నే మరచి విచ్చలవిడిగా ప్రవర్తిస్తూ... నాలాంటివాళ్ళని రెచ్చగొడుతున్నారు".

"అబద్ధం నీవో సాడిస్టువు! భార్యాభర్తలు సంసారం చేసుకోవడం తప్పా! వారి నాలుగు గోడలమధ్యా జరిగే విషయంతో...

"ఆగు! మీ సాన్నిహిత్యం నాలుగ్గోడలమధ్యే వుంటోందా? మీ ఆయన ఆఫీసుకెళ్ళేప్పుడు ఎన్ని సార్లు వాకిట్లోనే ముద్దు పెట్టావు..."

"ఛీ! నీవు మనిషివేనా? ఇరవై నాలుగ్గంటలూ మేం ఏంచేస్తున్నామో గమనిస్తున్నావన్నమాట!"

"గమనించడమే కాదు. మీరు మాట్లాడే ప్రతి మాటా వింటున్నాను నిన్న మీ ఆయన రాత్రి రేప్ చేశాడు.

"షటప్"

"ఇంకా విను రేవతి. రేప్, మగాడు అనుకున్నట్లుగా సులభంగా చెయ్యలేడని నీవు ఛాలెంజ్ చేశావు!"

ఆశ్చర్యంగా చూసింది రేవతి.

"నీ అందం నన్ను వెర్రివాణ్ణి చేసింది. మీ కవ్వింపు చర్యలు నాకు స్థిమితం లేకుండా చేశాయి. నిన్ను అనుభవించకుండా వుండలేని స్థితికి వచ్చాను. మగాడిని రెచ్చగొట్టే ఈ జాకెట్టులోని బ్రా అవసరంలేదు. తీసెయ్! వూఁ! కర్కశంగా అన్నాడు రాజేష్. కంఠంలో తొందరపాటు కూడా కనిపించింది రేవతికి.

"నా బట్టలు నిన్ను రెచ్చగొట్టాయంటావా?"

"కాదు. బట్టలు ఎందుకు కట్టుకుంటారో నీకు తెలియదు. నీ భర్త మాత్రమే చూడవలసిన వంపు సొంపుల్ని బట్టల మాటున దాచుకోవలసిందిపోయి బట్టబయలు చేసి గర్విస్తున్నావు."

"అంటే అందం వున్నవాళ్ళు యిల్లు వదలి రావద్దంటావా?"

"నీకంటే ఎంతోమంది అందగత్తెలు వున్నారీ నగరంలో! సినిమా తారలను మించిన అందగత్తెలు వున్నారు. వారెవరూ యిలా బజారున అంగాంగ ప్రదర్శనలు చేయడం లేదు "

"నోర్ముయ్. ఇక్కడ అలాంటి ప్రదర్శనలు ఎవరూ చేయడం లేదు."

"నీ నోరు నేను మూయిస్తాను. నా నోరు నీవు కాదు" అడుగు ముందుకేశాడు.

వెనక్కి జరుగుతూ అంది రేవతి "రాజేష్ నీవన్నవన్నీ నాకేం తెలియదు. నావల్ల అలాంటిదేవయినా జరిగితే నన్ను క్షమించు. నన్ను వదిలెయ్ "

"రేవతీ రెచ్చగొట్టడం నీవంతే! కాదని అనడంకూడా నీవంతేనా? రెచ్చిపోయిన మగాడు ఏంచేస్తాడో నీకు తెలియదా?"

"రాజేష్ నామాట విను. దగ్గరకు రాకు!"

"ఇవాళ నీవు నా మాట వినాలి. రేపటినుంచి నీమాట నేను వింటాను." రేవతి చేయి పట్టుకున్నాడు.

"వద్దు రాజేష్! చెయ్యి వదులు! నేను పోలీసుకు కంప్లైంటు చేస్తాను. నీ జీవితం నాశనం చేసుకోకు"

"గుడ్! ఇప్పుడు పోలీసు స్టేషనుకెళ్ళు. వాళ్ళ కూడా కోరిక తీర్చుకుంటారు."

రాజేష్ ఆమె రెండుచేతులు పట్టుకొని మీదకు లాక్కొన్నాడు. భుజంమీద గట్టిగా కొరికింది రేవతి.

"అబ్బా! రాక్షసి!" అంటూ వదిలేసాడు. ముందుకు పరుగెత్తబోయింది. కాలు పట్టుకున్నాడు రాజేశ్. ఈడ్చి తన్నింది రేవతి. ముఖం పగిలి



### భారీ

"ఎనభై లక్షల ఖర్చుతో భారీగా పూర్తిగా విదేశాలలోనే సినిమా తీస్తున్నాం..." చెప్పాడు విలేకర్లతో నిర్మాత పుల్లయ్య.

"అలాగా... చిత్రం ఇతివృత్తం ఏమిటి?" అడిగాడో విలేకరి.

"పేదరికం..." అన్నాడు పుల్లయ్య.

-ఎస్ డి. గిరి (అనంతపూర్)





## ధైర్యం

"మీ ధైర్యం నిజంగా మెచ్చుకోతగినది బందిపోటును దావ చితక్కొట్టారు. అదీ చీకట్లో..." అన్నాడు మిజిస్ట్రేటు కాంతంతో.

"నన్ను మరీ అంతగా పొగడకండి. వాడు బందిపోటని నాకేం తెల్సు, మా ఆయనను కున్నా..." అంది కాంతం.

-ఎమ్. డి. షఫియుద్దీన్ (కొత్తగూడెం)



## హీరో

"పెళ్ళి కొడుకు హీరోలా వుంటాడని చెప్పారు, మరీ నల్లగా వున్నాడేం?" అడిగారు ఆడ పెళ్ళి వారు

"ఓ... అదా, మేకప్ చేసుకోవడం మర్చి పోయాడు లెండి" అన్నారు అబ్బాయి తరపు వాళ్ళు.

-ఎల్. పి. చంద్ర (ధర్మవరం)

పోయింది.

పరుగెత్తబోయిన రేవతి కాలికి ఏదో అడ్డు తగలడంతో బోర్ల పడబోతూ ఆపుకుంది. అప్పటికే తేరుకొని లేచిన రాజేష్ ఆమె లంగా పట్టుకుని లాగాడు. రేవతి విసురుగా వెనక్కి వచ్చి రాజేష్ గుండెలమీద తలతో బాదింది. వెల్లకిలా పడిపోయాడు రాజేష్. రేవతి బాలన్సు తప్పి పడింది. మోకాళ్ళమీద నిలద్రొక్కుకుందామని చేసిన ప్రయత్నంలో రేవతి మోకాలు రాజేష్ తొడలసందున పడింది.

అంతే! రాజేష్ పెద్దగా కేకవేసి గిలగిల కొట్టుకున్నాడు.

రేవతి లేచి గబగబ రోడ్డుకేసి పరుగెత్తింది.

ఎదుగుగా వాసు!

కౌగిట్లో వాలిపోయింది రేవతి.

"త్వరగా పదండి! నాకు భయంగా వుంది"

ఆమె వీపు నిమిరి స్కూటర్ స్టార్ట్ చేశాడు.

ఇంటికి వెళ్ళగానే స్నానం చేశారు యిద్దరూ. వాసు కాఫీ చేసి ఇచ్చాడు.

కాఫీ త్రాగి రేవతి దుఃఖం ఆపుకోలేక పోయింది. వాసు వళ్ళో భోరుమంది.

"పూర్ రేవతీ! నీ అంత ధైర్యం నాకు లేకపోయింది. నేను సిగ్గుపడాలి! ఏడవాలి కాని నీవు దేనికి?"

"అలా అనకండీ! ఎవరూ నన్నేమీ చెయ్యలేరు. అందుకు కాదండీ నేను బాధపడేది. వాడన్న మాటలకు! వాడు... వాడు మన ఎదురింటి రాజేష్ అండీ..."

"నాకు తెలుసు రేవతీ! అక్కడ మీ సంభాషణ చివర్లో విన్నాను. అవకాశంకోసం ఎదురు చూస్తుండగా నీవే వాడికి తగిన శాస్తి చేశావు."

"నిజంగానాండీ. మీరు అన్నీ విన్నారా?"

"విన్నాను. రేవతీ నీది మగవాణ్ణి రెచ్చగొట్టే అందం! దాన్ని నాకు మాత్రమే దాచివుంచు ఈ సత్యాన్ని యివాళే గ్రహించాను"

"ఏమండీ మీరుకూడా...."

"ఔను రేవతీ ఆడది శయనేషురంభా... అన్నారు కాని ఎల్లవేళలా అలా వుండమనలేదు. ఆడదానిలోని స్త్రీత్వం గుర్తుకు తేవలసింది పడకింట్లో మాత్రమే. సంసారం తప్పనిసరే! కానీ విచ్చలవిడికాదు. అలాగని ఆడది యింట్లోనే పడి వుండాలనే సంకుచిత బుద్ధికూడా నాకులేదు. స్త్రీ నలుగురిలో కలసిపోయేలా వుండాలి కానీ నలుగురిలో ప్రత్యేకంగా కనబడవద్దు. మధ్యతరగతి వాడు ఆ ప్రత్యేకతను భద్రపరచుకోలేడు."

"ఏమండీ నేను మీ మాట ఎప్పుడు కాదన్నాను! నేనలా ప్రత్యేకంగా వుంటే చెప్పవచ్చును గదా!"

"అదే నా తప్పు. బజార్లో నా భార్య అందం నేనొక్కడినే చూస్తున్నానని ఇన్నాళ్ళూ అనుకున్నాను బజార్లో అందం షోకేసులో బొమ్మ అవుతుందని అనుకోలేదు. కాని ఒక్క అనుమానం నన్ను పీడిస్తోంది..."

భయంగా చూసింది రేవతి.

నేను రేప్ చేస్తే లొంగిపోయేదానివి...

అనుమానం తీరిపోయి చిన్నగా నవ్వింది రేవతి.

"ఇంకా తెలీదా? మీరు నన్ను చెయ్యలేదు నేనేమిమ్మల్ని రేప్...

"నో, నో?"

"యస్! యస్సార్! భయంతో సగం, పరువుపోతుందనే భయంతో సగం ఆడది లొంగిపోవడానికి కారణం. ధైర్యం తెచ్చుకుంటే ఎవరూ ఏమీ చెయ్యలేరు. ఆఖరుకు భర్తకూడా.

"వాట్!"

"ఔను. ఆడది తనకు తానుగా భర్తకు లొంగిపోతోంది. అర్పించుకుంటోంది. అది సమాజ భద్రత దృష్ట్యా కావచ్చు! శరీర ధర్మంకావచ్చు దైవభీతి కావచ్చు!"

"రేవతీ..." తమకంతో కౌగిలించుకుంటూ అన్నాడు వాసు.

"ఏమిటీ"

"టట్టడాం......"

"నో....నో... నాట్ ఫర్ టుడే..." అంది తప్పించుకుంటూ రేవతి.

*

